# 'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నార్సింగ్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఎంజీఐటీలో స్త్రీ సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీబీఐఎస్ ముఖ్య సలహాదారులు, కవికిరీటీ డాక్టర్ మాలకొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ, పురుషుల సమానత్వం, సమాజంలో స్త్రీకి ఉన్న ప్రముఖ పాత్రపై వివరించారు. స్త్రీలకు సమాజంలో ఉన్న ఆవశ్యకతపై మహిళలకు చక్కగా వివరించారు. అనంతరం ఇన్నోవేషన్స్ - సైన్స్ టెక్నాలజీ విభాగంలో పోటీలు నిర్వహించి విద్యార్థినీలకు బహుమతులు ప్రదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, సీడీఆర్ ఆరోగ్య విభాగం డాక్టర్ సి. జయశ్రీ, నేషనల్ ఇన్‌ఫర్‌మాటిక్స్ సెంటర్ సైంటిస్ట్ అన్నపూర్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయశంకర్, కన్వీనర్ డాక్టర్ రమాబాయి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Fri, 06 March 2020
https://epaper.andhrajyothy.com/c/

# 'సీబీఐటీ'లో మహిళా దినోత్సవం



జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు



పాల్గొన్న విద్యార్థులు

**మణికొండ:** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీడీఆర్ ఆరోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ సి.జయశ్రీ, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ సైంటిస్ట్ అన్నపూర్ణ, సైకలాజిస్ట్ డాక్టర్ గీత చల్ల, జర్నలిస్టు వనజ, ఎస్ఆర్ ఎన్నోవేషన్ సీఈఓ దేవిరెడ్డిలు హాజరయ్యారు. కళాశాల ముఖ్యసలహాదారులు డాక్టర్ మాలకొండారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తుందన్నారు. వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో స్త్రీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని, వారి ఆవశ్యత ఎంతో ఉందన్నారు. గత వారం రోజులుగా కళాశాలలో ఇన్నోవేషన్స్, సైన్స్, టెక్నాలజీ రంగాలలో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం రెడ్‌క్రాస్ సోసైటీ, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశంకర్, కన్వీనర్ రమాబాయి, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 06 March 2020
https://epaper.sakshi.com/c/49678610